# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 147 | బుధవారం, 09 ఏప్రిల్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## నెగెటివ్ పాలసీలు..
## నెగెటివ్ పాలిటిక్స్

- ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- 1200 ఎకరాల్లో వేదిక ఏర్పాటు
- మూడు వేల బస్సులు ఇవ్వడానికి ఆర్టీసీ అంగీకారం
- పెట్రోల్ ధరల పెంపుపై మండిపాటు
- బీజేపీ చెప్పిన అచ్చే దిన్ తీసుకురావడం ఇదేనా..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజాక్షేత్రం):

ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా మిగతా 2వ పేజీలో..


2

## హెచ్‌సీయూ భూముల వెనుక
## పెద్ద స్కామ్

- రేపో, ఎల్లుండో అన్ని వివరాలు చెబుతా
- ఈ స్కామ్‌లో బీజేపీ ఎంపీ.. వెయిట్ అండ్ సీ!
- ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తున్నారు
- మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారు

2

ఎమ్మెల్యే కేటీఆర్ హాట్ కామెంట్స్

## వారిద్దరూ జాన్ జిగిరి
# దోస్తులే..

### చెన్నైకి రేవంత్, కేటీఆర్ కలిసే వెళ్లారు
### కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతుంది రేవంతే
### బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బలు (ప్రాణ మిత్రులు) గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన

మిగతా 2వ పేజీలో..



### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి
2




### క్రిశాంక్.. విచారణకు సహకరించు
బీఆర్ఎస్ నేతకు హైకోర్టు ఆదేశం
02

### పేలుళ్ల కు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష ముమ్మాటికి సరైనదే..
బాధిత కుటుంబాల హర్షం
నిధితులకు మరణశిక్ష విధించడం న్యాయస్థానంపై మరింత గౌరవం పెరిగింది
02

### ఆర్టీసీలో మరోసారి సమ్మె సంకేతాలు
03

## జీరో శాతానికి
## జీఎస్టీ వృద్ధిరేటు..

- ప్రభుత్వ వైఫల్యమే కారణం
- భట్టి విక్రమార్క వాదనలు అవాస్తవం
- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్


2

## ఉరే సరి..

- దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది
- పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది


2



### టైం.. ప్లేస్ నువ్వు చెప్తావా.. నేను చెప్పనా
### ఎక్కడైనా చర్చకు రెడీ..
సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల సవాల్
2

## అనుముల ఇంటెలిజెన్స్‌తో
## రాష్ట్రానికి ప్రమాదం

- ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు
- అనుముల ఇంటెలిజెన్స్ అంటూ కవిత విమర్శ
- బీసీ కులగణనపై కాంగ్రెస్, బీజేపీపై దాడి
- పూలే విగ్రహంపై డెడ్‌లైన్, ఉద్యమ హెచ్చరిక



2

## నిరూపిస్తే.. గులాంగా పనిచేస్తా

- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- ఆరోపణలపై స్పందించిన కడియం
- దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం


2

## విద్యారంగ పునర్నిర్మాణానికి
## మొదటి అడుగు

- 15 ఏళ్ల తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ
- పేద విద్యార్థులపై నిర్లక్ష్యం చేసిన గత పాలనపై సీఎం విమర్శలు
- విద్యా రంగ పునర్నిర్మాణానికి ప్రజా ప్రభుత్వ తొలి అడుగు


2

## ఇదేం "రీల్స్" పిచ్చి.. ప్రయాణిస్తున్న రైలు కింద పడుకుని వీడియో..

- రీల్స్ కోసం ఎంతకైనా తెగిస్తారా..?
- ట్రాక్‌పై పడుకుని, ప్రయాణిస్తున్న ట్రైన్ వీడియో..
- 22 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు..


3

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి**

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలంతో సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

మంగళవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు రూ.65 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. దీంతో పాటు కొడిమ్యాల మండల కేంద్రంలో రూ.3 కోట్ల 50 లక్షల కేంద్ర నిధులతో నిర్మిస్తున్న వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. వీటిలో 23 లక్షల 50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే అన్నారు. రూ.2 కోట్ల 59 లక్షలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, ఎంపీ లాడ్స్ నిధులతో కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మెడికల్ సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉరే సరి..

- దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది
- పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది.

2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబరు 13న తీర్పు వెలువరించింది.

ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచారు.

# అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం

- ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు
- అనుముల ఇంటెలిజెన్స్ అంటూ కవిత విమర్శ
- బీసీ కులగణనపై కాంగ్రెస్, బీజేపీపై దాడి
- పూలే విగ్రహంపై డెడ్‌లైన్, ఉద్యమ హెచ్చరిక

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు.. ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని ఆరోపించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కాదు.. అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం ఉందని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని అన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించి బీసీకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు వెబ్ సైట్‌లో పెట్టాము.

మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఆ ధైర్యం లేదని అడిగారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదని అన్నారు. బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి చేయాలి.. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంతో మేము కూడా కలిసి వస్తాం.. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షలు కూర్చుందామని కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారు కానీ చివరికి ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారు. ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో మాటల్లో మాట్లాడాలని చెప్పారు. ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలి.. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాట చేస్తామని కీలక ప్రకటన చేశారు.

# నిరూపిస్తే.. గులాంగా పనిచేస్తా

- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- ఆరోపణలపై స్పందించిన కడియం
- దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఖండించారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు.

"నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా" అని కడియం శ్రీహరి అన్నారు.

# టైం ప్లేస్ నువ్వు చెప్తావా..నేను చెప్పనా

- ఎక్కడైనా చర్చకు రెడీ..
- సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల సవాల్

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**



సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలపై రేవంత్ చర్చకు రావాలన్నారు. అబిడ్స్, ఎల్బీ నగర్, ఎక్కడైనా చర్చకు తాను రెడీ అన్నారు. కేసీఆర్ పతనానికి 9 ఏళ్లు పడితే రేవంత్ పతనానికి 9 నెలలే పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు అవకాశం లేదు, కాంగ్రెస్‌కు చోటు లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

# నెగెటివ్ పాలసీలు.. నెగెటివ్ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి

పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.

**మరో భూకుంభకోణం రట్టు చేస్తా**

రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు.

**ఎపి జలదోపిడి... రేవంత్ మౌనం.**

గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఏడాది పాటు రజతోత్సవ వేడుకలు**

తెలుగునాట విజయవంతంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు తంగా 25 ఏండ్లు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా, ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుందన్నారు. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు సభ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశామని, ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు.

**ఇదో పెద్ద సభ**

తమ పార్టీ చరిత్రలో ఇదో పెద్ద సభ అవుతుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ తర్వాత విద్యార్థి, కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక



జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటామన్నారు. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయన్నారు. ప్రతినెలా ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం గతంలో తమ పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందన్నారు. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

**పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ కేటీఆర్**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరల పెంపుపైన కేటీఆర్ మండిపడ్డారు. అమెరికా అడ్డగోలుగా పెంచిన నూతన టారిఫ్ వలన తెలంగాణకు భారీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నిన్న పెంచిన ధరలు అసాధారణం అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు తగ్గుతున్నా.. కేంద్ర ప్రభుత్వం మాత్రమే గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచిందన్నారు. మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు.. ధరలు తగ్గాల్సింది పోయి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ ధరల పెంపు వల్ల నిత్యావసర సరుకుల ధరలు రవాణా చార్జీలు భారీగా పెరుగుతాయని చెప్పారు. సామాన్యుడి జీవితం అతలాకుతలమవుతుందని, బీజేపీ చెప్పిన అచ్చే దిన్ తీసుకురావడం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ట్రంప్ దెబ్బకు తెలంగాణ కుదేలు..**

ట్రంప్ తీసుకువచ్చిన నూతన టారిఫ్ విధానంపైన కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా మాట్లాడలేదని కేటీఆర్ అన్నారు. పార్లమెంట్లో చర్చ పెట్టమని డిమాండ్ చేసినా పెట్టడం లేదన్నారు. అమెరికా పన్ను వల్ల తెలంగాణకు పెద్ద దెబ్బ తగలబోతుందని చెప్పారు. తెలంగాణ నుంచి అధికంగా ఎగుమతులు అయ్యే ఫార్మా, ఐటీ ఎగుమతులపైన అమెరికా విధించిన పన్నుల వల్ల తెలంగాణకు తీవ్రంగా నష్టం చేకూర్చబోతున్నాయన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కీలకంగా ఉన్న ఈ రెండు రంగాలకు దెబ్బ తగిలితే తెలంగాణ ఆర్థిక ప్రగతి దెబ్బతింటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన విధానాల వలన జీఎస్టీ పెరుగుదల జీరో శాతంగా ఉందని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు పరిపాలన చేయడం రావడం లేదన్నారు. అందుకే మీనాక్షి నటరాజన్ ఇక్కడికి వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ మీద వచ్చే ఆదాయం తప్ప మిగిలిన అన్ని రంగాలలో ఆదాయం పెంచడంలో విఫలమైంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల లోపాలే ప్రధాన కారణం. రాష్ట్రంలో ఉన్నది నెగెటివ్ పాలసీలు.. నెగెటివ్ పాలిటిక్స్. ఒకటి రెండు రోజుల్లో 400 ఎకరాల్లో ఎవరెవరు ఉన్నారో క్లియర్‌గా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు.

# వారిద్దరూ జాన్ జిగిరి దోస్తులే..

మొదటిపేజీ తరువాయి



తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు మంగళవార ప్రకటన విడుదల చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు. 6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సీయూ) భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే.. పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.

వాస్తవానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరే. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు సహకరిస్తున్నది రేవంత్ రెడ్డి, కేటీఆర్ లే. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంచింది కూడా కేటీఆరే అని ఆరోపించారు. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు కరీంనగర్‌మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, అంతకుముందు జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించినా వారిలో మార్పు రాకపోగా బీజేపీని దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తుండటం సిగ్గు చేటు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలిసే బీజేపీపై బురదచల్లేందుకు కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు.

హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలి. ఎందుకంటే కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన నరేంద్ర మోడీ పాలన అని ధీమా వ్యక్తం చేశారు. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? తేల్చుకోవాలని బండి సంజయ్ సవాల్ చేశారు.

# హెచ్‌సీయూ భూముల వెనుక పెద్ద స్కామ్

- రేపో, ఎల్లుండో అన్ని వివరాలు చెబుతా
- ఈ స్కామ్‌లో బీజేపీ ఎంపీ.. వేయిట్ అండ్ సీ!
- ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తున్నారు
- మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారు
- ఎమ్మెల్యే కేటీఆర్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

హెచ్‌సీయూ భూముల వివాదం వెనుక.. భూకుంభకోణం ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. రేపో, ఎల్లుండో అన్ని వివరాలు చెబుతానంటూ హాట్ కామెంట్స్ చేశారు. 400 ఎకరాలే కాదు.. పక్కన ఉన్న భూముల్లో కూడా పెద్ద స్కామ్ జరగబోతోందన్నారు. కాంగ్రెస్‌లో అపరిచితులు చాలా మంది ఉన్నారని.. ఈ ల్యాండ్ స్కామ్‌లో బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని కేటీఆర్ వివరించారు. ఈ రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉందని, ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే.. మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు.

# జీరో శాతానికి జీఎస్టీ వృద్ధిరేటు

- ప్రభుత్వ వైఫల్యమే కారణం
- భట్టి విక్రమార్క వాదనలు అవాస్తవం
- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

2025 మార్చి నెల తెలంగాణ జీఎస్టీ వృద్ధి 0శాతంకు పడిపోవడంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. దేశవ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధి రేటు 10శాతం ఉండగా, తెలంగాణ రాష్ట్రం దేశీయ వృద్ధి రేటుతో పోలిస్తే చాలా వెనకబడి ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శాసనసభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. "జీఎస్టీ వృద్ధి 12.3శాతంగా ఉందని శాసనసభలో ప్రకటించడం శోచనీయం" అని హరీశ్ రావు అన్నారు. అయితే, అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమైనవిగా తేలిపోయాయని ఎక్స్‌లో స్పష్టం చేశారు.

'బడ్జెట్ సమావేశాల్లో నేను ఈ విషయాన్ని ప్రస్తావించి, రాష్ట్ర జీఎస్టీ వృద్ధి రేటు 5.5శాతంకు పరిమితమవుతుందని హెచ్చరించాను. మా సలహాలు, హెచ్చరికలను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ప్రస్తుతం అధికారికంగా తెలంగాణ వృద్ధి రేటు కేవలం 5.1శాతం మాత్రమేనని ధృవీకరించబడిందని చెప్పారు. తెలంగాణలో ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటివరకు ఎన్నడూ నమోదు కాలేదు, కోవిడ్19 లాక్‌డౌన్ కాలంలో తప్ప. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనం' అని ఆయన అన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు క్రమంగా తగ్గడానికి గత 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు కారణమని హరీశ్ రావు పేర్కొన్నారు. "క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అమలులో లోపాలు, రైతు భరోసా ద్వారా పంట పెట్టుబడి సహాయం అందించకపోవడం, రైతు భరోసా పథకం కింద రూ.12,000 కోట్ల నిధులు విడుదల చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. అలాగే, హైడ్రా, మూసీ ప్రాజెక్టుల వంటి తప్పుడు విధానాలతో భయాందోళనలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయడం, ఫార్మాసిటీ, మెట్రో రైలు ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతింది" అని ఆయన వివరించారు.

# విద్యారంగ పునర్నిర్మాణానికి మొదటి అడుగు

- 15 ఏళ్ల తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ
- పేద విద్యార్థులపై నిర్లక్ష్యం చేసిన గత పాలనపై సీఎం విమర్శలు
- విద్యా రంగ పునర్నిర్మాణానికి ప్రజా ప్రభుత్వ తొలి అడుగు

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్వీట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు త్రాసిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు.

ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# క్రిశాంక్.. విచారణకు సహకరించు

**బీఆర్ఎస్ నేతకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):** హైదరాబాద్ - కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి నకిలీ వీడియోలను పోస్టు చేశారన్న కేసులో పోలీసులకు సహకరించాలని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్‌ను హైకోర్టు ఆదేశించింది. 400 ఎకరాల భూముల విషయంలో నకిలీ ఏఐ వీడియోలు, చిత్రాలను పోస్టు చేశారంటూ ఆయనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు కూడా జారీ చేశారు.

ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ మన్నె క్రిశాంక్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై నేడు విచారణ జరిపిన న్యాయస్థానం పోలీసుల విచారణకు సహకరించాలని ఆయనను ఆదేశించింది. అలాగే కొణతం దిలీప్‌నకు నోటీసులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించిన హైకోర్టు, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.ఒకే ఘటనపై నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది రమణారావు కోర్టుకు తెలియజేశారు. రాజకీయ దురుద్దేశంతో కేసులు పెట్టారని ఆయన కోర్టుకు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల ఘటనపై ఏఐ వీడియోలు, పోస్టులు చేసి వైరల్ చేశారని, ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష ముమ్మాటికి సరైనదే..

- బాధిత కుటుంబాల హర్షం
- నిధితులకు మరణశిక్ష విధించడం న్యాయస్థానంపై మరింత గౌరవం పెరిగింది

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. NIA ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పు నిచ్చింది. నిందితులకు ఉరిశిక్ష ఖరారు చేసింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పుపై NTV తో దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల బాధిత కుటుంబాలు తమ ఆవేదనను పంచుకున్నాయి. దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు ఇచిన తీర్పుపై మేము హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

నిధితులకు మరణశిక్ష విధించడం న్యాయస్థానంపై మరింత గౌరవం పెరిగింది.. కానీ ఇన్ని రోజులు సుదీర్ఘంగా విచారణ చేపట్టడం మాకు బాధ కలిగించింది.. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వాలు కోర్టులు త్వరితగతంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష ముమ్మాటికి సరైనదే.. 2013లో జరిగిన భయానక ఘటన ఇంకా మా కండ్ల ముందు తిరుగుతూనే ఉంది.. మమ్మల్ని భయం ఇంకా వెంటాడుతూనే ఉంది..

మమ్మల్ని బాధిత వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి.. గతంలో సంఘటన జరిగినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది.. 2013 లో కాంగ్రెస్ మాకు ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చింది.. కానీ, నెరవేర్చలేదు.. మా కుటుంబ సభ్యులు కొందరు కాళ్లు చేతులు తెగిపోయి చెవులు వినబడక ఇంకా మంచం పైనే ఉన్నారు.. వెంటనే నిందితులను ఉరితీసి మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నామని వెల్లడించారు.



# తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సంకేతాలు

- మళ్లీ సమ్మె బాటలో ఆర్టీసీ ఉద్యోగులు
- యాజమాన్యం నిర్లక్ష్యంపై జేఏసీ ఆగ్రహం
- ఏప్రిల్ 7 నుండి సమ్మెకు సిద్ధమైన కార్మికులు



**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ లో మరోసారి సమ్మె మేఘాలు కమ్ముకుంటున్నాయి. కార్మికులు, ఉద్యోగులు గత కొంతకాలంగా తమ డిమాండ్ల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ, అధికార యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే మూడు సార్లు సమ్మె నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ జేఏసీ, తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి సమ్మె మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధమవుతోంది.

ఆర్టీసీ యాజమాన్యం తమ సమస్యలపై చర్చలు జరిపేందుకు ముందుకు రావాలని ఉద్యోగులు కోరుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు. లేబర్ కమిషనర్‌తో చర్చలు జరిపే అవకాశం కల్పించినా, ఆర్టీసీ యాజమాన్యం అందులో పాల్గొనకపోవడంతో చర్చలు జరగకుండానే ఆర్టీసీ జేఏసీ నేతలు వెనుదిరిగారు. ఇది ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది.

ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపుతూ, తమ వాదనలకు మద్దతుగా చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను కారణంగా చూపుతున్న యాజమాన్యం, కీలక విషయాల్లో నిర్ణయాలు తీసుకోవడం నుండి తప్పించుకుంటోందని వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా, ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో పురోగతిలేదు. ఇంకా చాలా మంది ఉద్యోగులకు పూర్తిగా జీతాలు కూడా పడని పరిస్థితి నెలకొంది. విలీన ప్రక్రియ గురించి ఎటువంటి ప్రకటన లేకుండా, ప్రభుత్వం చురుగ్గా వ్యవహరించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైగా పెండింగ్ బిల్లుల గురించి కూడా ఎవరూ స్పందించకపోవడంతో సమస్యలు మరింత పెరిగినట్లయ్యింది.

ఈ పరిస్థితుల్లో ఉద్యోగ భద్రత కల్పించాలన్న డిమాండ్‌తో పాటు, ఆర్టీసీ బస్సులను రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేయాలని, ఉద్యోగులకు పూర్తి స్థాయిలో జీతాలు చెల్లించాలని, విలీన ప్రక్రియను పూర్తిచేయాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇవేవీ పరిష్కారం కాదనే అభిప్రాయంతో, వచ్చే నెల 7వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వం వెంటనే చర్చలకు రావలసిన అవసరం ఉందని, లేదంటే ఆర్టీసీ సేవలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని కార్మికులు హెచ్చరిస్తున్నారు.

## ఇదేం "రీల్స్" పిచ్చి.. ప్రయాణిస్తున్న రైలు కింద పడుకుని వీడియో..

- రీల్స్ కోసం ఎంతకైనా తెగిస్తారా..?
- ట్రాక్‌పై పడుకుని, ప్రయాణిస్తున్న ట్రైన్ వీడియో..
- 22 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**

న్‌స్టాగ్రామ్ రీల్స్ పిచ్చి బాగా ముదురుతోంది. ప్రమాదకరమైన స్టంట్స్ చేసి వ్యూస్, ఫాలోవర్లను రాబట్టుకోవాలని కంటెంట్ క్రియేటర్లు చూస్తున్నారు. ఇలాంటి కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా, ఉత్తర్ ప్రదేశ్ ఉన్నావ్ కు చెందిన ఓ యువకుడు రైల్వే ట్రాక్‌పై పడుకుని, ప్రయాణిస్తున్న ట్రైన్‌ని షూట్ చేశాడు. వేగంగా వస్తున్న రైలు అతడిపై నుంచి వెళ్లడం చూడొచ్చు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

రీల్ క్రియేటర్ తన మొబైల్‌తో ట్రాక్‌పై పడుకుని, రైలుకు ప్రయాణిస్తున్న సమయంలో క్యాప్చర్ చేశాడు. మొత్తం రైలు అతడి మీదుగా వెళ్లేంత వరకు వీడియో షూట్ చేస్తూనే ఉన్నాడు. రీల్ చేసిన వ్యక్తిని ఉన్నావ్‌లోని హసన్‌గంజ్ నివాసి 22 ఏళ్ల రంజిత్ చౌరాసియాగా గుర్తించారు. ఈ వీడియో వైరల్ కావడంతో రైల్వే పోలీసులు దృష్టిలో పడింది. అతడిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. అయితే, కొందరు నెటిజన్లు మాత్రం ఇది ఎడిటెడ్ వీడియో అని చెబుతున్నారు. దీనిని గుర్తించేందుకు స్మార్ట్‌ఫోన్‌ని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్లు జీఆర్పీ అధికారి అరవింద్ పాండే చెప్పారు.



## జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

**పెద్దపల్లి డి.ఎం.అండ్ హెచ్.ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారి.**

**పెద్దపల్లి,ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**జాతీయఆరోగ్యమిషన్‌క్రిందఖాళీగాఉన్నపోస్టులకు దరఖాస్తులఆహ్వానిస్తున్నామని పెద్దపల్లిడి.ఎం.అండ్ హెచ్.ఓ.డాక్టర్అన్నప్రసన్నకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద వివిధ ఆసుపత్రులలో పని చేయుటకు గైనకాలజిస్ట్ (1),అనస్థటిస్ట్ (1),సైక్రియాటిస్ట్ (1),స్టాఫ్ నర్స్ (14) లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతి పై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ధరఖాస్తు ఫారమ్,విద్యార్హత,ఇతర వివరాలు జిల్లా వెబ్సైట్ www.peddapalli.telangana.gov.in నందు ప్రదర్శించడం జరిగిందని,ఆ వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆ ప్రకటనలో తెలిపారు.



## చిరుతల రామాయణ పట్టాభిషేకంలో పాల్గొన్న ఏగోలపు సదయ్య గౌడ్.

**పెద్దపల్లి,ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించినటువంటి చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర యువ నాయకుడు ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏ గోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు.రామాయణంలో పాత్ర ధారులకు శాలువా కప్పి సన్మానం చేశాడు.అనంతరం సదయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతోషాతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు ఎండి సత్తార్,పోచంపల్లి పోచమల్లు,దికొండ భూమేష్,ఎర్రం సంతోష్ రెడ్డి,గుజ్జెటి వెంకన్న,ఎర్రం రాజిరెడ్డి,దాసరి వేమ రెడ్డి,మద్ది శ్రీనివాస్ గౌడ్,దాసరి రవీందర్ రెడ్డి,మద్ది సాయి గౌడ్,పోచంపల్లి రాజయ్య,పోచమల్లయ్య,బక్కయ్య గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం లాంటిది

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు**



**మునుగోడు ఏప్రిల్ 08(ప్రజాస్వరం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని మార్చి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం లాంటిది మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. నిరుద్యోగులు అందరూ ఈ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి కులం సర్టిఫికెట్ రేషన్ కార్డ్ నంబర్ ఫోటో బ్యాంకు వివరాలు ఉంటే ఆదాయం సర్టిఫికెట్ సరిపోతుందన్నారు.ఏప్రిల్ 14 చివరి తేదీ కావున ఆన్లైన్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తర్వాత స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ఆన్లైన్ లో చేసిన దరఖాస్తును ఇవ్వాలని లబ్ధిదారులకు తెలియజేశారు.

## గౌడ మహిళలను ఆలయం లో పూజలు నిర్వహించకుండా అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గౌడ, గీత కార్మికుల వర్గాల పై గ్రామాభివృద్ధి కమిటీల దౌర్జన్యం ఆగడాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి
- నల్ల చంద్ర స్వామి మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు



**యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**నిజామాబాద్ జిల్లా అర్మూర్ డివిజన్ పరిధి లోని ఎర్రగట్ల మండలం తాళ్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి రోజున గౌడ కుటుంబ మహిళలు గుడికి వెళ్తే వారిని రానివ్వక వీడిసి సభ్యులు, గుడి పూజారితో సహా అవమానించారు. దీనిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. గౌడ, గీత కార్మికుల కుటుంబాలపై గ్రామాభివృద్ధి కమిటీల దౌర్జన్యం ఆగడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ, గీత కార్మికులు తమ గీత వృత్తిపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నారు. తాటి చెట్టు ఎక్కి కిందికి దిగేంత వరకు క్షణక్షణం జీవన్మరణ సమస్యలతో ఇబ్బందులు ఒక పక్క ఉండగా.. ఎలాంటి చట్టబద్ధతలేని వీడీసీ లు పీడిత వర్గాలకు చెందిన వృత్తిదారులు, సామాన్య ప్రజల పైన కుల బహిష్కరణలు, గ్రామ బహిష్కరణలు నిత్య కృత్యమవుతున్నాయి. అని ఇందులో భాగమే ఎర్రగట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామ గౌడ గీత కార్మికుల బతుకులు ఆందోళనకరంగా మారినాయి. ఊర్లో కల్లు అమ్మాలన్నా, కూల్డ్రింకులు, ఇతర నిత్యవసర సరుకులు అమ్ముకోవాలన్నా, ఏ పని చేయాలన్నా వీడిసి లకు మాముళ్లు ఇవ్వాల్సిందే అని లేకుంటే కుల బహిష్కరణ, గ్రామ బహిష్కరణలు చేసి జరుమానా విధిస్తూ రాక్షసానందం పొందుతున్నారు అని అన్నారు. వీడీసీ ల పేరిట సమాంతర ప్రభుత్వాలను నడుపుతు సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని. ఈమధ్య ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామ గౌడ కుటుంబాలను బహిష్కరించగా, శనివారం శ్రీరామ నవమి కి వెళ్లిన గౌడ మహిళల కులస్తులను వీడీసీ సభ్యులు, పూజారి అడ్డుకోవడం అంటే దేవుని పైన కూడా వీడిసి ఆగడాలు కొనసాగుతున్నాయి అని అనడానికి నిదర్శనం అని అన్నారు. ఇలాంటి అనేక సంఘటనలు వెలుగులోకి రానివి ఎన్నో జరుతున్నాయి అని వాటన్నిటిని ప్రభుత్వం ఉన్నత అధికారులతో ప్రత్యేక విచారణ జరిపి వెలికితీసి గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలపై చర్య తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేనిచో గీత, గౌడ కార్మికులను, పీడిత వర్గాలను ఏకం చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ ఖండన ప్రకటన జారీ చేసిన వారిలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, భూషి చంద్రయ్య మాదిగ, గురుకు యాదగిరి మాదిగ, మందుల విజయ్ మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- వేసవిలో త్రాగు నీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు.
- కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ కూడా చీకటి ప్రదేశం లేకుండా చర్యలు తీసుకోవాలి.
- ఎల్.ఆర్.ఎస్ 25శాతం రాయితీ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు.
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**రామగుండం,ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**కార్పొరేషన్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతి పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని,క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు చేస్తూ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.పారిశుధ్య నిర్వహణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ కూడా చీకటి ప్రదేశం ఉండకుండా చర్యలు తీసుకొని ఆయా ప్రాంతాల్లో రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని,రోడ్లపై ఎక్కడ చెత్తాచెదారం ప్లాస్టిక్ ఉండకుండా రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ కింద 25 శాతం ఫీజు రాయితీ గడువు ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగించిందని,దీనిని సంబంధిత ప్రజలు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని,ఎల్.ఆర్.ఎస్ క్రింద ఆమోదం పొందిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ ఏప్రిల్ 30 లోపు రుసుము చెల్లించి 25 శాతం రాయితి పొందేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ కార్పొరేషన్ రామన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్ అందజేత

**మఠంపల్లి, ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెళన పరిష్కరించాలని మంగళవారం సమ్మె నోటీస్ ఎంపీడీవో ఆఫీసులోని టైపిస్టు మట్టమ్మకు సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా మఠంపల్లి యూనియన్ అధ్యక్షుడు భుక్యా సైదా నాయక్అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంటి రవి, మైసయ్య, గురువారెడ్డి, దేవదానం, రాములమ్మ, సంతోషం, కోట నాయక్, బాలశివరీ, రహీం, వినోదు, మట్టయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోకాపేటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత.. అధికారుల తీరుపై స్థానికుల గుసగుసలు

**గండిపేట్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):** రంగారెడ్డి జిల్లాలో గండిపేట్ మండలంలోని కోకాపేట్ లో అక్రమ నిర్మాణలను గండిపేట్ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో గండిపేట్ రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేశారు. నార్సింగ్ మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ సర్వే నెంబర్ 100 లో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు అధికారులు. అధికారులు మాట్లాడుతూ... పోలీసు బందోబస్తు మధ్య ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి వ్యాపార సముదాయాల నిర్మాణాలను అధికారులు అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర ప్రభుత్వ స్థలాలను కాపాడాలి స్థానిక ప్రజలు నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ సర్వేనెంబర్ 147లో 60 గజాల ప్రభుత్వ స్థలాలను, సిపి ప్లాట్ లను కొంతమంది ఆక్రమించుకొని అమ్మకాలు జరుపుకుంటున్నారు మరి వాటిపై హైడ్రాధికారులు రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఇక్కడ ప్రజలు అధికారుల తీరుపై గుసగుసలాడుతున్నారు.



## మండుతున్న ఎండలకు దాహం తీరుస్తున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి (రాధాకృష్ణ) చంటి

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**ఏలూరులోని ఈ వేసవి కాలం మండుతున్న ఎండల్లో బాటసారులుకు రోడ్లుపై ప్రయాణిస్తున్న ప్రజలకు దాహార్తి తీరుస్తున్న ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు మార్కెట్ యార్డు చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి మాజీ ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ బొద్దాని శ్రీనివాస్ టిడిపి నాయకులు ఆర్నెపల్లి తిరుపతి రావు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

**మెదక్, ఏప్రిల్ 08 (ప్రజా స్వరం) :**

ఏబీవీపీ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కందనూరి శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో వెల్దుర్తి మండలం ఎదుల పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి రేపటి నుండి పరీక్షలు ఉన్నందున పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో ప అన్ని రంగాలలో రాణించి ఊరికి మంచి పేరు తేవాలని కోరారు. రాబోవు రోజుల్లో విద్యార్థులకి ఎలాంటి సహాయం చేస్తానని అన్నారు.

## తూప్రాన్ వాసికి డాక్టరేట్




**తూప్రాన్, ఏప్రిల్ 8, ప్రజాస్వరం:**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకట రత్నాపూర్ గ్రామం కి చెందిన గౌడెల్లి చంద్ర శేఖర్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఆయన చేసిన ఆధునిక నావిగేషన్ ఎలక్ట్రానిక్స్ లో రీసెర్చ్ లో ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం లో నుండి అత్యున్నత డిగ్రీ పట్టా అయినా పీహెచ్డీ డాక్టర్ పట్టా సాధించాడు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో చంద్రశేఖర్ డాక్టరేట్ పట్టాను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టాను సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఇందుకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

**తూప్రాన్, ఏప్రిల్ 8 ప్రజాస్వరం :**

తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో ప్రాపర్టీ టాక్స్ అధికంగా పెంచారని గత కొద్ది రోజుల క్రితం బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై అప్పటి మున్సిపల్ కమిషనర్ కు టాక్స్ ల విషయమై ఫిర్యాదు చేయగా తూప్రాన్ పోలీసులు పలువురుపై కేసులు నమోదు చేశారని మంగళవారం తూప్రాన్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకుల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సత్యలింగం, వెంకట్ గౌడ్, మల్లేష్, శ్రీకాంత్, బాలరాజు తదితరులున్నారు.




## ట్రాక్టర్ ఆటో ఢీ 12 మంది గాయాలు

**తూప్రాన్, ఏప్రిల్ 8, ప్రజాస్వరం :**

ట్రాక్టర్ ఆటో ఢీకొన్న ప్రమాదంలో 12 మంది గాయాలు కాగా ఇద్దరు పరిస్థితి సీరియస్ గా ఉన్న సంఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుక్కునూరు శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తూప్రాన్ మండలం నాగులపల్లి జెండాపల్లి గ్రామాలకు చెందిన 12 మంది కూలీలు కౌడిపల్లి మండలం రైలాపూర్ లోని ఓ కంపెనీలో కూలి పనికి వెళ్లి సాయంత్రం పని ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో వెల్దుర్తి మండలం కుక్కునూరు వద్దకు రాగానే ఎదురుగా అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 14 మందికి గాయాలు కాగా స్థానికులు వారందరినీ తూప్రాన్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. అందులో ఇద్దరు సీరియస్ గా ఉన్నట్లు హాస్పిటల్ సూపరిండెంట్ అమర్ సింగ్ తెలిపారు వారిని మెరుగైన ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ కు తరలించామన్నారు మిగతా 12 మందికి తూప్రాన్ గవర్నమెంట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ అందిస్తున్నట్లు తెలిపారు.

## డిగ్రీ కళాశాల గెస్ట్ అధ్యాపకుల వేతనాల గోస




**మెదక్, ఏప్రిల్ 08 (ప్రజా స్వరం) :**

తెలంగాణ రాష్ట్రం లోని 147 డిగ్రీ కళాశాల్లో ఉండగా మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 13 మంది గెస్ట్ అధ్యాపకుల వేతనాలు డిసెంబర్, జనవరి నెలల వేతనాలు ఇంత వరకు క్రెడిట్ కాలేదు వారికి ఆశ్చర్యానికి గురిచేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ముందు నవంబర్ వేతనాలు విషయంలో పై అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు సైతం చెప్పినా కానీ అసలు మళ్ళీ అదే విధంగా లేటుగా బిల్లు లు ఖజానా కార్యాలయానికి పంపించడంలో అసలు అంతు చిక్కని విషయం పోయింది. దీంతో పాటు ఫిబ్రవరి, మార్చ్ నెలల వేతనాలు కూడా క్రెడిట్ కాకపోవడం తో కుటుంబ పోషణ భారంగా మారుతుందని గెస్ట్ అధ్యాపకులు వాపోతున్నారు. అసలు ఇంకా ఆశ్చర్యం ఏంటంటే ఇదే ప్రిన్సిపాల్ రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి కూడా ఇంచార్జీ ఉన్న కళాశాలలో కూడా వేతనాలు క్రెడిట్ అవడం గమనర్హం. కానీ మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇదే ప్రిన్సిపాల్ ఉన్నప్పటికీ రామాయంపేట లో క్రెడిట్ అయ్యి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్స్ ల వేతనాలు ఆలస్యం కావడానికి అసలు కొత్తగా వచ్చిన డ్రాయింగ్ ఆఫీసర్ అనగా ఏవో అంజద్ ఎక్కడ లేని రూల్స్ పెట్టి కనీస వేతనం కూడా రాకుండా అవుతున్నారు లేటుగా బిల్లు లు చేస్తున్నారని అన్నారు. ఇన్ని సంవత్సరాల లో ఎప్పుడూ కూడా ఇలా జరుగలేదని కేవలం కొత్తగా వచ్చిన డిడిఓ అనగా ఏవో వల్లనే ఇలా ప్రతిసారి ఇబ్బందులు అవుతున్నాయి అని బాధను వ్యక్తం చేస్తున్నారు. 4 నెలల వేతనాలు లేటుగా సబ్మిట్ చేయడం వల్లనే లాప్స్ అయ్యాయని అసలు ఉద్యోగులుగా గుర్తించకపోవడం బానిసలుగా చూస్తున్నారని వాపోయారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

### నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, ఏప్రిల్ 08 (ప్రజా స్వరం) :**

యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట పరిధిలో దామరచెరువు గ్రామంలో కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. అనంతరం రామాయంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసిన కలెక్టర్, రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ధ్యేయం

**దౌల్తాబాద్ ఏప్రిల్08 (ప్రజాస్వరం) :**



ఆల్ ఇండియా కిసాన్ న్యాయ యోధ సభ్యత్వ నమోదు రాష్ట్ర కన్వీనర్ గా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిసాన్ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాస్వరం తో మాట్లాడుతూ రికార్డు స్థాయిలో కిసాన్ కాంగ్రెస్ విభాగంలో రైతుల సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన పథకాలపై రైతులకు వివరిస్తామన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు రుణ మాఫీ, రైతుకు పెట్టుబడి సాయం, రైతు భరోసా, భీమా ప్రీమియ చెల్లింపు చేసామన్నారు. సన్నగాడ్లు పండించిన రైతులకు 500 బోనస్ అందించడంతో పాటు గిట్టుబాటు ధరతో పంటలు కొంటున్నామన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలి

**నార్సింగి, మార్చ్ 08 :**



రాష్ట్ర యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు ప్రతులను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని స్థానిక ఎంపిడిఓ ఏ.ఆనంద్ తెలిపారు. ఆనంద్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పథకానికి ఔత్సాహికుల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. ఈ పథకానికి అర్హులు నుంచి దరఖాస్తులు ఈ నెల 14 వరకు స్వీకరిస్తామని, ప్రభుత్వం యువత స్వయం ఉపాధి కోసం అందిస్తున్న అవకాశాన్ని అందుకోవడం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయి లో పరిశీలన చేయవలసి ఉంటుందని, అందుకు దరఖాస్తు ప్రతులను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని, లేకపోతే దరఖాస్తులను పరిశీలన చేయడం జరగదని వివరించారు. దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి ప్రతులను ఎంపిడిఓ కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు.

## కన్నుల పండువగా జగదంబ దేవి ఉత్సవాలు

**తాండూరు, ఏప్రిల్ 8 (ప్రజాస్వరం):**



వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల జయరాం తండా లో జగదంబ (భవాని మాత) దేవి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. భవాని మాత ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ ముస్తాబు చేశారు. మంగళవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించి అనంతరం గుడి కలశం ఎక్కించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లా పాపలు చల్లంగా చూడాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జగదాంబ దేవి ఉత్సవాల సందర్భంగా జయరాం తండాలో పండుగ వాతావరణం నెలకొంది. మంగళవారం రాత్రి భజన కీర్తనలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు బాబు సింగ్ చౌహాన్, ఆలయ కమిటీ చైర్మన్ రామ్ శెట్టి చౌహాన్, వైస్ చైర్మన్ వినోద్ చౌహాన్, గ్రామ పెద్దలు కమలాకర్ చౌహాన్, ప్రదీప్ చౌహాన్, నర్సింగ్ నాయక్ చౌహాన్,పుండలిక్ చౌహాన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

**నార్సింగి, మార్చ్ 08 (ప్రజా స్వరం) :**



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు.. జై ..భీమ్ జై.. సంవిధాన్ కార్యక్రమానికి నార్సింగ్ మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజా గౌడ్ , దుబ్బాక కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చేగుంటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమము ను నార్సింగ్ మండలంలో త్వరలో తలపెట్టే కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తున్న కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుండి నడిపిస్తామన్నారు. బిజెపి కొంతమంది పెట్టుబడుదారుల కోసం ప్రభుత్వ సంస్థలను దారాదత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజావసరాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టిన ఆస్తులను అంబానీ ఆదానీల వశం చేయడానికి చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**దౌల్తాబాద్ ఏప్రిల్08( ప్రజాస్వరం) :**

అన్నదాతలు ఆరు కాలం కష్టపడి పండించిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు కేంద్ర ద్వారా కొనుగోలు చేసి రైతుకు ధనవంతుణ్ణి చేసే ప్రక్రియ దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని శేర్ పల్లి బందారం, దొమ్మాట, గాజులపల్లి, దీపాయంపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి పరికిబండ మల్లేశం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. సహకార సంఘం ద్వారా వ్యవసాయాన్ని సాగు చేసి అన్నదాతలకు సహకార సంఘం పెద్దన్న పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు .రైతులకు వ్యవసాయ రుణాల తోపాటు కోళ్ల ఫారాల రుణాలతో పాటు రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మా సంఘం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ బి గ్రేడ్ రూపంలో పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు అయిన తర్వాత వారం 72 గంటల లో అన్నదాతల బ్యాంకు అకౌంట్లో రైతుకు రావలసిన రూపాయలను నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దొమ్మాట మాజీ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి, పంజాల మల్లేశం గౌడ్ సత్యనారాయణ గాజులపల్లి దీపాయంపల్లి శేరిపల్లి బందారం తాజా తాజా మాజీ ఎంపీటీసీ జోడు నవీన్ కుమార్ రైతులు కార్యాలయ సిబ్బంది కృష్ణ స్వామి గౌడ్ శ్రీనివాసులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు ప్రారంభం

**నార్సింగి, మార్చ్ 08 (ప్రజా స్వరం) :**

నార్సింగి మండల పరిధి గ్రామమైన జప్తి శివునూరు లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలు, సిడిఎఫ్ నుంచి 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్.ఎస్.ఎస్.ఓ నాయకుడు రుక్కుద్దీన్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామ అభివృద్ధికి 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, మంజూరు అయిన నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రాందాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందూ యాదవ్, నాగరాజు, రమేష్ పార్టీ నాయకులు జి. స్వామి ,బి. ఎల్లం, డి. రాములు, బిక్షపతి, శంకర్, బాలూ నాయక్, వెంకటేశం, గిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**నార్సింగి, మార్చ్ 08 (ప్రజా స్వరం) :**

అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా యువకుడు మృతి చెందిన ఘటన నార్సింగి శివారులోని జాతీయ రహదారి 44 పైన చోటు చేసుకుంది. స్థానిక ఏఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన తూర్పాట శివ (30) తండ్రి తూర్పాట దుర్గయ్య కు ఇద్దరు కొడుకులు, ప్రస్తుతం భార్య గర్భవతి, శివ తన ద్విచక్ర వాహనం (టీవీఎస్ ఎక్సెల్) పై గ్యాస్ స్టవ్, మిక్సీలు రిపేర్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం 6:15 ప్రాంతంలో తన స్వంత పని నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ బండి పై చెగుంట మండలం మక్కరాజు పేట్ కు బయలుదేరాడు. మార్గ మధ్యంలో నార్సింగి శివారుకు చేరుకోగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు మారుతి బలినో కారును డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ శివ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. బలంగా ఢీ కొట్టడం వల్ల శివ వాహనం పై నుంచి ఎగిరి రోడ్డు పక్కకి పడి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయి అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారం తెలుసుకున్న స్థానిక ఏఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు.

## కాంగ్రెస్ ఏం చేసింది?

**తాండూరు, ఏప్రిల్ 8 (ప్రజాస్వరం) :**

దేశానికి స్వాతంత్రాన్ని తీసుకు రావడంలో అలాగే దేశ ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించడంలో కాంగ్రెస్ పార్టీ ఎనలేని సేవలు అందించిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో మొదటి రోజు మంగళవారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని తాండూర్ మండలం చంగేస్పూర్, ఎల్మెకన్య, చెంగోల్, చింతామణి పట్నం, పర్వతాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందన్న వాస్తవాలను ప్రజలకు తెలియచేప్పేందుకే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తున్న తీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి, తాండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, శ్రీనివాస్, రాంచేందర్ రెడ్డి, రాము యాదవ్,ఉదయ్ భాస్కర్ రెడ్డి, పండరి, జగదీశ్, చేరన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సీట్లు సాధించిన సాయి విద్యాలయం

**దౌల్తాబాద్, ఏప్రిల్ 08( ప్రజాస్వరం) :**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం202425 విద్యా సంవత్సరానికి గురుకులాల విద్యాలయాల్లో ఐదవ తరగతి లో చేరేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి పరీక్షలు నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థుల ఫలితాలను ప్రభుత్వం గురువారం రాత్రి విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగానే దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలోని సాయి విద్యాలయ పాఠశాల మంచి ఫలితాలను సాధించడం జరిగింది. పాఠశాల నుండి 10 విద్యార్థి విద్యార్థులు ఎంపిక అవడం జరిగిందని సాయి విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు సాధన రజిత స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మా పాఠశాల నుండి 10.విద్యార్థిని విద్యార్థులు విజయం. సాధించారు. 1.జై .కీర్తన, 2టి. స్వాతి, 3.ప్రణీత మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల దుబ్బాక (మొండిచింత దౌల్తాబాద్) 4.కె వినహా శ్రీ05 వెల్దుర్తి,06 07డి తేజస్విని ,08హారిక రామక్కపేట, 09.నితిన్ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఖ్య సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల లింగరాజు పల్లి .10.జి రితిక జగదేపూర్ విద్యార్థులు విజయం సాధించి మంచి ఫలితాలు రావడం సంతోషకరమని ఆమె తెలిపారు .

# బీఆర్ఎస్ సభకు 3 వేల బస్సులు..

- ఆర్టీసీకి బస్సుల కోసం రూ.8 కోట్లు చెల్లింపు
- ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కేటీఆర్ భేటీ
- మంగళవారం గ్రేటర్ పరిధిలోని నేతలతో సమావేశం
- త్వరలో నియోజకవర్గాలకు ప్రచార సామగ్రి
- రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరం

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలవారీగా పార్టీ కీలక నేతలతో వరుస భేటీలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా జన సమీకరణపై పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామాలవారీగా లెక్కలు వేసుకుంటూ వాహనాలు సమకూర్చుకుంటున్నారు. సభకు తరలివచ్చే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల కోసం 3 వేల బస్సులు సమకూర్చాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి దరఖాస్తు చేసింది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిశారు. బస్సులకు అద్దె కోసం రూ.8 కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేశారు.

**ఉమ్మడి వరంగల్ నేతలతో కేటీఆర్ భేటీ**

ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం నందినగర్ నివాసంలో భేటీ అయ్యారు. జన సమీకరణపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కనీసం రెండున్నర లక్షల మందిని సభకు తరలించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలను ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీ ఇచ్చే ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కండువాలు, జెండాలు, వాల్ పోస్టర్లు తదితర ప్రచార సామగ్రి పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. 'స్వరాష్ట్రాన్ని సాధించాం.. సగర్వంగా నిలబెట్టాం'నినాదంతో 'ఛలో వరంగల్'పేరిట రూపొందించిన రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఒకటిరెండు రోజుల్లో కేటీఆర్ ఆవిష్కరించనున్నారు.




**మంగళవారం'గ్రేటర్'నేతలతో సమావేశం**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30కు తెలంగాణ భవన్‌లో జరగనుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ భేటీని సమన్వయం చేస్తారు. సభకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి జన సమీకరణపై ఈ సమావేశంలో చర్చిస్తారు. గ్రేటర్ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉండటంతో జన సమీకరణను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

## జార్ఖండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించాలి

**టియుజెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను జార్ఖండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు, ఆయన మంగళవారం రోజున టియు జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని, ఈ ప్రభుత్వం వచ్చి కూడా 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల ఊసే లేదని అన్నారు, జూన్ 2 లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని క్రిస్టఫర్ హెచ్చరించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా ఈ పూరి శేఖర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య, చీమకండ్ల శ్రీనివాస్, జోగు యాదయ్య, నరసింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మరో మారు పోలీసుస్టేషన్ మెట్లెక్కిన మంచు ఫ్యామిలీ

**గండిపేట్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):** మంచు ఫ్యామిలీలో మరోమారు విభేదాలు బట్టబయలయ్యాయి. ఈ నేపథ్యంలో మంచు ఫ్యామిలీలోని సభ్యులు మరోసారి పోలీసుస్టేషన్ గడప తొక్కారు. మంగళవారం నార్సింగి పోలీసుస్టేషన్‌లో సోదరుడు మంచు విష్ణుపై మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. తన కుమార్తె బర్త్ డే నేపథ్యంలో తన కుటుంబం రాజస్థాన్ వెళ్లామని, ఆ సమయంలో తన ఇల్లు ధ్వంసం చేసినట్లు తన ఫిర్యాదులో మంచు మనోజ్ పేర్కొన్నారు. తాను ఇంట్లో లేని సమయంలో తన కారుతో పాటు వస్తువులను సైతం దొంగిలించాడని తెలిపారు. జల్‌పల్లిలోని ఇంటిలో సైతం 150 మంది చొరబడి విధ్వంసం సృష్టించారని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. తన ఇంటిలోని విలువైన వస్తువులతో పాటు కార్లను కూడా ఎత్తుకొని వెళ్లారని మంచు మనోజ్ వివరించారు. అయితే తన ఇంటి నుంచి చోరీ అయిన కార్లు విష్ణు కార్యాలయంలో లభ్యమయ్యాయని పేర్కొన్నారు. తన ఇంట్లోకి గోడలు దూకి వచ్చి కార్లను ఎత్తుకొని వెళ్లారని వివరించారు. ముఖ్యమైన వస్తువులన్నింటిని పగల కొట్టి విధ్వంసం సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంట్లో జరుగుతున్న పరిణామాలపై తండ్రి మోహన్ బాబుతో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ తన తండ్రి అందుబాటులోకి రాలేదన్నారు. ఈ కేసులో తనకు న్యాయం చేయమని పోలీసులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు మంచు మనోజ్ పేర్కొన్నారు.



## బీజేపీ రేవంత్ మధ్య రహస్య బంధం ఇదే.. కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్ ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. (మంగళవారం) బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు.

**రేవంత్‌పై చర్యలేవీ...**

రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

**కేంద్రం భూముల అమ్మకం ఆపలేదా ...**

రేవంర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

**ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఎలా...**

నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు.

**నీటి సమస్యల పరిష్కారంలో విఫలం..**

తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

**1200 ఎకరాల్లో వరంగల్ సభ...**

1200ఎకరాల్లో వరంగల్ బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఉంటుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ 25వ ఏడాదిలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. ఈ ఏడాది మొత్తం బీఆర్ఎస్ నేతలకు సంబురాలే అని చెప్పారు. వరంగల్ సభ పర్మిషన్ కోసం వరంగల్ ఏసీపీని ఆడిగామని... తెలంగాణ డీజీపీతో నిన్న మాట్లాడానని తెలిపారు. మూడు వేల బస్సుల కోసం ఆర్టీసీని ఆడిగామని చెప్పారు. ఆదివారం సభ కాబట్టి ఎవరికి ఏలాంటి ఇబ్బంది ఉండదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.


**కేసీఆర్ దిశానిర్దేశం..**

అన్ని జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చర్చించారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. ఒక్కొక్క నియోజకవర్గంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి దిశానిర్దేశం చేశారని అన్నారు. తమ పార్టీ చరిత్రలో వరంగల్‌ది అతి పెద్ద సమావేశం అవుతుందని తెలిపారు. మే నెలలో డిజిటల్ మెంబెర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. 2025 అక్టోబర్‌లో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని అన్నారు. మే నెల నుంచి అక్టోబర్ వరకు పార్టీ మెంబెర్ షిప్, కమిటీలపై దృష్టి పెడతామని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జూన్ జూలైలో లోకల్ బాడీ ఎన్నికలు ఉండవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు.



## కేవలం పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్... ప్రారంభ తేదీ ఇదే

**హైదరాబాద్, ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరతగతిన పూర్తి అయ్యేందుకు సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది రాష్ట్ర సర్కార్. రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్స్ విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక నుంచి స్లాట్ బుకింగ్స్‌తో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి రానుందని తెలిపారు. ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయనున్నట్లు చెప్పారు. చట్టసవరణతో డబుల్ రిజిస్ట్రేషన్‌కు చెక్ పెట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లకు దాదాపు 45 నిమిషాలు పడుతోంది. ఇప్పుడు స్లాట్ బుకింగ్స్ విధానంతో కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. కాగా.. ప్రజలకు పారదర్శక, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను సమర్థవంతంగా అందించేందుకుగాను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు జరిగేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి ఈ విషయాన్ని చెప్పారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు గంటల తరబడి నిరీక్షించకుండా త్వరితగతినే డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవచ్చాన్నారు. ఇందు కోసం సాంకేతి పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకీకరణకు సర్కార్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), చాట్ బోట్స్ సేవలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని సమీక్షలో అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలు చేశారు.




## ఏసీబీ వలలో ఎస్సై.. ఎంత లంచం తీసుకున్నాడో తెలుసా

**హుజూర్‌నగర ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం ఎస్సై అంతిరెడ్డి ఓ వ్యక్తి నుండి 10 వేలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాకు చెందిన వర్ల వెంకట్రావు గతంలో చింతలపాలెం మండలంలో పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తూ గతంలో పట్టుబడ్డాడు. అయితే కేసు ఫైనల్ కు రావడంతో ఆ కేసును కొట్టివేయాలంటే ఎస్సై 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో వెంకట్రావు 10 వేలు ఒప్పుకొని నల్లగొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్ సమీపంలోని చర్చి దగ్గర 10 వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెంట్ గా పట్టుకున్నారు. ఇంకా దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ఏసీబీకి చిక్కిన టీజీఎస్‌పీడీసీఎల్ ఆర్టిజన్ ఉద్యోగి

**హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజాస్వరం):**మంగళ్‌హాట్ డివిజన్‌లో టీజీఎస్పీడీసీఎల్ ఆర్టిజన్ ఉద్యోగి ఏసీబీకి చిక్కారు. టీజీఎస్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్ అబ్దుల్ రెహమాన్ అనే ఉద్యోగిని తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో (ఎసిబి) మంగళవారం అరెస్టు చేసింది. ధ్వంసమైన విద్యుత్ మీటర్ మార్చేందుకు నుండి రూ.20,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఆ మీటర్ ఫిర్యాదుదారునికి ఎటువంటి జరిమానా లేకుండా సమస్యను నిర్వహించడానికి రెహమాన్ లంచం డిమాండ్ చేశాడు. అయితే ముందు వేసి పతకం ప్రకారంగా మీటర్ బాధితుడు రెహమాన్ కు డబ్బులు అందిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సాయన పరీక్షలో రెహమాన్ రెండు చేతుల వేళ్లు పాజిటివ్‌గా వచ్చింది. తన ప్రజావిధిని సక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వర్తించాడని ఏసీబీ అధికారులు తెలిపారు. అనంతరం రెహమాన్‌ను నాంపల్లిలోని ఎసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. ఆ తర్వాత కోర్టు రెహమాన్ కు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.



## స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి


**రంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ను నూతనంగా ప్రారంభించడం జరిగందని, ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటే సరిపోతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడగించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పీడీ డిఆర్ డిఏ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు నోడల్ అధికారులుగా ఉన్నారని, బ్యాంక్ మేనేజర్లు ఈ కార్యక్రమం పై ఒరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం.. తల్లి కడుపులోనే ప్రాణాలు కోల్పోయిన పసికందు

**వనపర్తి ఏప్రిల్ 08(ప్రజాస్వరం):**ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం.. తల్లి కడుపులోనే ఓ పసికందు ప్రాణాల్ని బలిగొంది. ఈ క్రమంలో తల్లి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. ఆమెను ప్రాణాలతో కాపాడేందుకు.. చివరకు పసికందు తలను మొండెను వేరు చేయాల్సి వచ్చింది. ఈ ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లా అమరచింత మండలం చంద్రఘడ్ గ్రామానికి చెందిన అనిత అనే గర్భిణీకి నెలలు నిండాయి. ఈ క్రమంలో ఆమెకు సోమవారం రాత్రి 11 గంటలకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో ప్రసవం కోసం అమరచింత ప్రభుత్వ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో తరలించారు. ఆ సమయంలో డాక్టర్లు ఎవరూ లేకపోవడంతో.. స్టాఫ్ నర్సు ఆమెకు ప్రసవం చేసేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదు. దీంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని గర్భిణి కుటుంబ సభ్యులకు స్టాఫ్ నర్సు సూచించారు. చేసేదేమీ లేక అనిత కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలికి అక్కడ ప్రసవం చేసేందుకు వైద్యులు యత్నించారు. పిండం వెనుక భాగం బయటకు వచ్చిందని.. ఆపరేషన్ చేస్తే కానీ తల్లి బిడ్డను కాపాడలేమని వైద్యులు సూచించారు. జిల్లా ఆస్పత్రికి తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కోల్పోయిన కుటుంబ సభ్యులు, గర్భిణిని ఆత్మకూరులోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ అనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తల్లిని కాపాడే ప్రయత్నంలో పసికందు తల మొండెం రెండు భాగాలుగా కోసి బయటకు తీశారు. తల్లి కడుపులోనే ప్రాణాలు కోల్పోయిన పసికందును చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనపై వనపర్తి డిఎంహెచ్‌వో శ్రీనివాసులు స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి.. ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి పేదలకు సకాలంలో వైద్యం అందిస్తే ఆ మహిళకు గర్భశోకం మిగిలేది కాదనీ రెండు ప్రభుత్వ ఆసుపత్రులు దాటి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిన తల్లికి గర్భశోకం తప్పలేదు అని బాధితురాలి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.






# అభిమానులకు సోనూ సూద్ కీలక సూచన

బాలీవుడ్ నటుడు సోనూ సూద్ తెలుగువారికి సుపరిచితమైన పేరు. అరుంధతి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారు. పలు సినిమాల్లో సహాయ నటుడు, విలన్ పాత్రలతో మెప్పించారు. సోనూసూద్ ప్రస్తుతం హిందీలో మాత్రమే మూవీస్ చేస్తున్నాడు. తన ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తున్నారు. అయితే ఇటీవల సోనూ సూద్ భార్య సోనాలి ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఆమె ప్రయాణిస్తున్న కారును ట్రక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సోనాలితో పాటు మరికొందరికి గాయాలయ్యాయి. అయితే ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ నేపథ్యంలో అభిమానుల కోసం సోనూ సూద్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఇటీవల నా భార్యకు యాక్సిడెంట్ జరిగిన విషయం మీకు కూడా తెలుసని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. సీట్ బెల్ట్ లేకపోతే.. మీరు మీ కుటుంబాన్ని కోల్పోయినట్లే అని సోనూ సూద్ తెలిపారు. మీరు వెనుక సీటులో కూర్చున్నప్పటికీ కూడా సీట్ బెల్ట్ ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

# నటి కంగనా రనౌత్ కు కాంచీవరం చీర

బాలీవుడ్ నటి, వెర్సటైల్ యాక్టర్, ఎంపీ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిశ్రమ స్పందనకే పరిమితమైంది. వసూళ్ల గురించి కాకుండా సినిమాకు ప్రశంసలు దక్కాయని కంగనా తరచూ చెబుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆమె తమ చిత్రాన్ని ప్రశంసిస్తూ ఒక వ్యక్తి రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితాన్ని ఆధారంగా చేసుకొని రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఎన్నో వివాదాలు ఎదుర్కొని ఎట్టకేలకు జనవరి 17న ఇది థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాపై పలువురు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఓటీటీ వేదికగా అందుబాటులో ఉన్న ఈ చిత్రంపై నిత్యానందం అనే వ్యక్తి ప్రశంసలు వర్షం కురిపించాడు. ఇలాంటి పవర్‌ఫుల్ సబ్జెక్ట్‌ను ఎలాంటి బెరుకు లేకుండా రూపొందించిన కంగనను మెచ్చుకున్నాడు. ఆమెకు బహుమతిగా ఒక కాంచీవరం చీరను పంపినట్లు పేర్కొన్నాడు. అతడు రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన కంగన.. ఆ బహుమతి తనకు ఎంతో విలువైందని పేర్కొన్నారు. "ఎమర్జెన్సీ'ని రూపొందించినందుకు నేనొక అద్భుతమైన చీరను పొందాను. పనికిమాలిన ఆ ట్రోఫీల కంటే ఈ చీర ఎంతో ఉత్తమమైనది" అని రాసుకొచ్చారు.





# కోర్ట్ మూవీ ఓటీటీ డేట్ ఫిక్స్



హీరో నాని నిర్మాతగా తెరకెక్కించిన చిత్రం 'కోర్ట్– స్టేట్ వర్సెస్ ఏ నోబడీ. ఓటీటీ విడుదలపై అధికారికంగా ప్రకటన వచ్చేసింది. మార్చి 14న హోలీ పండగ సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రోషన్, శ్రీదేవి ఇతర పాత్రలలో మెప్పించగా.. ఇందులో శివాజీ అద్భుతమైన నటనతో మెప్పించారు. సాయికుమార్, రోహిణి, హర్ష వర్ధన్ తదితరులు కీలకంగా నటించారు. రామ్ జగదీష్ దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై నాని ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాను అందరూ తప్పకుండా చూడాలని విమర్శకులు సైతం కామెంట్ చేయడం విశేషం. సెన్సిటివ్ పోలీస్ కేసు విషయంలో మన చట్టాలు ఎలా ఉంటాయో ఈ చిత్రం చెబుతుందని వారు తెలిపారు. 'కోర్టు' సినిమా 'ఏప్రిల్ 11'న విడుదల కానుందని 'నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే తమ ఓటీటీ కమింగ్‌సూన్ బ్లాక్‌లో ఈ సినిమాను చేర్చారు. అందులోనే స్ట్రీమింగ్ వివరాలను ప్రకటించారు. తెలుగతో పాటు తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో అందుబాటులో ఉంటుందని నెట్‌ఫ్లిక్స్ పేర్కొంది. కేవలం రూ. 10 కోట్ల లోపు బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 60 కోట్ల గ్రాస్‌కు పైగానే కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. ఆపై సుమారు రూ. 8 కోట్లకు నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాతో హీరో నానికి మంచిపేరు రావడమే కాకుండా భారీ లాభాన్ని కూడా తెచ్చిపెట్టింది.

తెలుగు చిత్ర పరిశ్రమ అగ్ర కథానాయిక సమంత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. 2012లో ట్విటర్ ఖాతా ఓపెన్ చేశారు. అయితే, సమంత ఇందులో తన పోస్ట్‌లు అన్నిటినీ ఇటీవల డిలీట్ చేశారు. అప్పటి నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో యాక్టివ్‌గా ఉంటున్నారు. తాజాగా సమంత ఎక్స్‌లోనూ రీఎంట్రీ ఇచ్చారు. సోమవారం తొలి పోస్ట్‌ను పంచుకున్నారు. నటిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత.. 2023లో నిర్మాతగా మారారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. ఇప్పుడీ నిర్మాణ సంస్థ తీసిన తొలి సినిమా 'శుభం' విడుదల కానుంది. ఈ విషయాన్ని చెబుతూ ఎక్స్‌లో సోమవారం పోస్ట్ పెట్టారు. 'పెద్ద కలలతో మా చిన్న ప్రేమను మీకు అందిస్తున్నాం. ఈ సినిమాని అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా. ఇది నిజంగా నాకు ఎంతో ప్రత్యేకం. గొప్ప ప్రారంభం" అని రాసుకొచ్చారు. సామ్ రీఎంట్రీపై నెటిజన్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'వెల్‌కమ్ బ్యాక్ సామ్', 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈమెను ఎక్స్‌లో 10.2 మిలియన్ల మంది ఫాలో అవుతున్నారు. సమంత వెండితెరపై కనిపించి ఏడాదిన్నర అవుతోంది. విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషి'లో నటించారు. ఆమె నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. లాస్టియర్ తన పుట్టినరోజున 'మా ఇంటి బంగారం' అనే ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. అయితే దానిపై ఇప్పటి దాకా ఎలాంటి అప్‌డేట్ రాలేదు.

# 'ఇది నిజంగా నాకు ఎంతో ప్రత్యేకం'



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999